# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

శ్రీనాథ్ ప్రభుత్వోద్యోగి. కామర్స్ చదివాడు.

ఖాళీ సమయాల్లో షాపులకి ఇన్‌కంటాక్స్‌కి సంబంధించిన అకౌంట్స్ కూడా రాసి పెడ్తుంటాడు. అదే అతనికో అదనపు రాబడి.

ఎప్పటిలాగే ఆరోజు సాయంత్రం క్లాకటవర్ దగ్గరున్న పేరు మోసిన ఓ మెడికల్‌షాపులో అకౌంట్స్ పనిలో నిమగ్నమై ఉన్నాడు. ఈమధ్యే కొత్తగా ఈ షాప్‌లో అకౌంట్స్ రాయడానికి ఒప్పుకున్నాడు.

"నమస్తే సార్!'' షాపు ఓనర్‌కి విష్ చేస్తూ వచ్చాడొకాయన లోనికి.


"ఆ...నమస్తే మాణిక్యం సార్! రండ్రండి'' సేఠ్ సాదరంగా ఆహ్వానించాడతన్ని. కౌంటర్ పక్కనున్న కుర్చీలో కూర్చున్నాడు మాణిక్యం.

"చెప్పండి మాణిక్యం సార్!''నవ్వుతూ పలకరిస్తూ విషయం అడిగాడు సేఠ్.

"ఏముంది చెప్పడానికి. షరా'మామూలే''' అని బిగ్గరగా నవ్వేస్తూ "నిన్ననే హాస్పిటల్‌కి మెడిసిన్ స్టాక్ వచ్చింది ఎప్పటిలాగే ఫిఫ్టీ పర్సెంట్ కోటా మీకప్పజెప్పడానికి వచ్చాను'' అంటూ వెంట తెచ్చిన లెదర్‌బ్యాగ్ ఒకటి సేఠ్‌కి అందించాడా మాణిక్యం.

"మందుల స్లిప్పివ్వండి'' బదులుగా తలూపుతూ అడిగాడు సేఠ్.

"మందుల వివరాలు రాసిన స్లిప్ ఈబ్యాగ్‌లోనే ఉంది'' చెప్పాడతను.



పక్కనే నిలబడి ఉన్న పనికుర్రాడ్ని పిలిచి "ఒరేయ్ శీనూ! సారు తెచ్చిన బ్యాగులో ఉన్న మందుల్ని చెక్ చెయ్!" అంటూ పురమాయించాడు సేఠ్.

ఆ వర్కర్ బ్యాగ్ అందుకుని షాపులోనే ఓ పక్కకి వెళ్లి తన పనిలో తాను నిమగ్నమైపోయాడు. "అమౌంట్ రేపే కావాలి సేఠ్. డబ్బవసరం ఉంది" సేఠ్ వైపు చూస్తూ నసిగాడు మాణిక్యం. వెంటనే సమాధానం ఇవ్వకుండా "రేపు నేనుండడం లేదు. బహుశా ఎల్లుండి వస్తానేమో రెండురోజులు ఆగండి" చెప్పాడు సేఠ్. మౌనం వహించాడు మాణిక్యం. ఇద్దరి మధ్యన రెండే రెండు క్షణాల నిశ్శబ్దం. ఏమనుకున్నాడో ఏమో! "అలాగే కానివ్వండి" అన్నాడు మాణిక్యం లేచి నిలబడుతూ.

"టీ తాగి వెళ్లండి" టీ ఆఫర్ చేశాడు సేఠ్.


"ఫర్వాలేదు. కాస్త పనుండి వెళ్లాలి" అంటూ బయటికి నడిచి బైక్ ఎక్కాడు మాణిక్యం హడావుడిగా.

ఈ తతంగమంతా ఓరకంటితో గమనించిన శ్రీనాథ్ వచ్చి వెళ్లిన మాణి



# అందాల భామ

ఆనందం ఎలా వస్తుంది? ఆయా వ్యక్తుల స్వభావాలను బట్టి ఆధార పడి ఉంటుంది. ఇప్పుడు రిమ్మీసేన్ తన సినిమాలు విడుదలకు సిద్ధం అవుతుండడంతో ఎంతో హేపీగా ఉంది. 'ఫేర్ హెరా ఫేరీ, గోల్‌మాల్ చిత్రాలు షూటింగ్ పూర్తిచేసుకున్నాయి. ఇప్పుడు విడుదలకు సిద్ధం అయ్యాయి. అందుకే నేనింత ఆనందంగా ఉన్నాను' అంటోంది రిమ్మీసేన్. ఇంతకు ముందుతో పోలిస్తే రిమ్మీ చాలా అందంగా కూడా మారింది.




క్యాన్ని ఎక్కడో చూసినట్లనిపించి అతన్ని గుర్తుకు తెచ్చుకునే ప్రయత్నం చేశాడు రాస్తున్న పనిని పక్కన పెట్టి. 'ఆ..యస్.. ఆయన ప్రభుత్వ హాస్పిటల్‌లో సూపరింటెండెంట్!' వెంటనే స్ఫురణకి వచ్చింది శ్రీనాథ్‌కి.

"ప్రజల కోసం వచ్చే ఉచితమందుల్ని ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది ఇలా కూడా సొమ్ముచేసుకుంటున్నారా?" ప్రైవేట్ ఆస్పత్రుల్లోని వైద్య సిబ్బంది తీరుని ఎండగట్టిన తన అభిమానహీరోలా తన కళ్లముందే జరిగిన పై సంఘటనకి స్పందించిన శ్రీనాథ్ విస్మయానికి గురయ్యాడు.

ప్రస్తుతానికా సన్నివేశాన్ని మైండ్‌లోంచి రిమూవ్ చేసుకుంటూ తిరిగి తన రాతపనిలో పడిపోయాడు శ్రీనాథ్ సరికొత్త వ్యూహానికి పథకం వేసుకుంటూ.

* * *

అవుట్‌పేషెంట్స్‌ని చాలా ఓపిగ్గా చెక్ చేస్తున్నాడు డాక్టర్ మధుసూదన్. అది ప్రభుత్వ ఆస్పత్రి. ఆ డాక్టర్ హాస్పిటల్‌కి ఇన్‌ఛార్జ్.

అప్పుడే ఆగదిలోకి ఎంటరైన శ్రీనాథ్ డాక్టర్‌కి చాలా పొలైట్‌గా విష్ చేశాడు. తనని తాను పరిచయం చేసుకుని "మీతో పర్సనల్‌గా మాట్లాడాలి" అన్నాడు చాలా ఇంప్రెసివ్‌గా.

"ఓ..మీరు పేషెంట్‌గా వచ్చారనుకున్నాను" అని తలాడిస్తూ వార్డ్‌బాయ్‌ని బెల్‌నొక్కి పిలిచి పేషెంట్స్‌ని లోపలికి రానీయకుండా కాసేపు ఆపమని చెప్పాడు డాక్టర్ మధుసూదన్. శ్రీనాథ్ వైపు చూస్తూ "చెప్పండి" అన్నాడు.

స్వరం తగ్గించి నిన్న సాయంత్రం మందులషాపులో జరిగిన ఉదంతమంతా సంక్షిప్తంగా డాక్టర్‌కి వినిపించాడు శ్రీనాథ్.

డాక్టర్ ముఖకవళికల్ని పరిశీలించాడు గానీ ఆయన మొహంలో ఎలాంటి ఫీలింగూ లేదు. ప్రశాంతచిత్తుడై ఉన్నాడు.

"ప్రభుత్వ జీతానికి పనిచేస్తూ మరోవైపు ప్రైవేట్ క్లినిక్‌లతో లక్షలు వెనకేసుకునే డాక్టర్స్ ఉంటారని నాకే కాదు యావత్‌దేశానికి తెలుసు. ఆ కోవలో మీరూ వస్తారని తెలుసు. బట్! ప్రభుత్వం పేదలకి అందించే ఉచిత మందుల్ని సైతం డబ్బు కోసం పరులకి దారాధత్తం చేస్తున్నారనే సీక్రెట్ తెలిశాక షాకిచ్చింది. ఈ హాస్పిటల్ చీఫ్‌గా ఈ విషయంపై మీ స్పందన, చర్య ఎలా ఉంటుందో తెలుసుకుందామని స్వయంగా మీ చెంతకు వచ్చాను" చెప్పడం ఆపాడు శ్రీనాథ్. అంతా విని సాలోచనగా తలపంకించాడు డాక్టర్.

"ఇట్స్ ఓకే! ఈ విషయం ఈవినింగ్ చర్చిద్దాం. ఇఫ్ యూ డోంట్ మైండ్ మనం సాయంత్రం ఫైవ్‌కి లేదా సిక్స్‌కి మళ్ళీ మీటవుదామా? ఈలోగా పేషెంట్స్ అందర్నీ చెక్ చేసి పంపేస్తాను" చాలా సౌమ్యంగా అన్నాడు డాక్టర్.

"మళ్ళీ అంటే మీ విలువైన కాలం..." ఏదో అనబోయాడు శ్రీనాథ్.

"మీరు మోసుకొచ్చిన మ్యాటర్ మరింత విలువైంది కదా!" అన్నాడాయన చాలాకూల్‌గా శ్రీనాథ్ వంకే చూస్తూ.

లేచి "అలాగే సర్" భుజాలెగరేసి బయటకు నడిచాడు శ్రీనాథ్.

అతనటువెళ్లగానే ఒక్క క్షణం కళ్ళు మూసుకుని చెయిర్‌లో వెనక్కు వాలి రిలాక్స్ అయ్యాడు డాక్టర్ మధుసూదన్.

మళ్లీ కళ్ళు తెరచి వార్డ్‌బాయ్‌ని పిలిచాడాయన.

* * *

సాయంత్రం వేళ..సమయం ఆరవుతోంది. ఠంచన్‌గా డాక్టర్ చెంతకి వాలాడు శ్రీనాథ్. ఆయన కాఫీ ఆఫర్ చేశాడు. మౌనంగా కాఫీ సిప్ చేశాడు. మూడునిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి. 'గురుడు ఖంగుతిని ఉంటాడు ఉదయం తానందించిన న్యూస్‌కి' కప్పు టేబుల్‌పై పెడుతూ మనసులో అనుకున్నాడు శ్రీనాథ్. డాక్టర్ పెదవి విప్పబోయాడు. శ్రీనాథ్ చందాబుక్కొకటి ఆయన ముందుంచడంతో చెప్పున మాట వెనక్కి తీసుకుని ఆగిపోయాడు.

"ఇదేంటి?" అనడిగాడు కామ్‌గా.

"చందాబుక్ సార్" చెప్పాడు శ్రీనాథ్.

బదులుగా ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్న డాక్టర్ చూపుల్లోని భావాల్ని గమనిస్తూ "గుడి కడుతున్నాం సార్ మావీధిలో. నేనా టెంపుల్ కమిటీ ఛైర్మన్‌ని. మీ స్థాయికి తగ్గకుండా చందా రాయండి సార్'' అన్నాడు శ్రీనాథ్.

"ఉదయం కంప్లయింట్‌తో వచ్చారు. మరిప్పుడేమో చందా బుక్‌తో వచ్చారు..'' అన్నాడాయన చిరునవ్వు చిందిస్తూ.

"అబ్బబ్బే! కంప్లయింట్ అని కాదండీ. విషయం మీ సమక్షంలోకి తీసుకురావాలని చెప్పాను తప్ప మరో ఉద్దేశ్యం నా మనసులో లేదండి'' అన్నాడు.

"వెల్! మీలో ఉన్న రెండవమనిషిని బయట పెడుతున్నారా?'' చూపుల్లో భావం మారిన డాక్టర్ వ్యంగ్యంగా మందహాసం చేశాడు.

ఈసారి విస్తుపోవడం శ్రీనాథ్ వంతయ్యింది.

అయినా "రెండో మనిషేంటి?'' అన్నాడు అమాయకంగా ఫేస్ ఫీలింగ్ మార్చిన శ్రీనాథ్. నర్మగర్భంగా నవ్వుకున్నాడు డాక్టర్ మధుసూదన్.

"డియర్ శ్రీనాథ్! వద్దు. నా దగ్గర ముసుగు ధరించొద్దు. ఐ నో ఆల్ అబౌట్ యూ. మీ మూవ్‌మెంట్స్ తెలుసుకోవాలనే మిమ్మల్ని సాయంత్రం రమ్మన్నాను. మీ క్యారెక్టర్, మీ వైఖరి అంతా ఈ గ్యాప్‌లో రాబట్టాను'' చాలా క్యాజువల్‌గా చెప్పుకుపోయాడు డాక్టర్.

శ్రీనాథ్ మనోభావాలు మారసాగాయి. డాక్టర్‌ని కలవడానికి వచ్చినప్పటి ఉత్సాహం ఇప్పుడతనిలో లేదు. డాక్టర్ మళ్ళీ పెదవి విప్పాడు.

"మీరు ఏ మాణిక్యం గారి మీద కంప్లయింట్‌తో ఉదయం వచ్చారో ఆయన గురించి ఎంక్వయిరీ చేశాను. ఆ వ్యక్తిని ఇంటరాగేట్ కూడా చేశాను. సిన్సియర్‌గా తప్పు ఒప్పుకున్నాడు. మీరు భూతద్దంలో చూస్తున్నట్టు ఈ మందుల వ్యవహారానికి నాకు వీసమెత్తు లింక్ లేదు. ఆ మందులన్నీ రికవరీ అయ్యాయి. రాతపూర్వకంగా సంజాయిషీ కూడా ఇచ్చాడు. తొలిసారి పట్టుబడ్డాడని క్షమించి వదిలేశాను. ఎందుకంటేతప్పు సరిదిద్దుకుంటానన్న వ్యక్తిపై కాఠిన్యం వహించడం కూడా మానవత్వం అన్పించుకోదు. ఏదేమైనప్పటికీ ఒక చీకటి భాగోతాన్ని తెరపైకి తెచ్చి సహకరించినందుకు బాధ్యతగల వ్యక్తిగా మీకు థ్యాంక్స్ చెబుతున్నాను'' అంటూ అభినందించాడతన్ని.

"బైదిబై. చందా అంటూ మాణిక్యంగారి దగ్గరకూడా కొంత డబ్బు మీరు కలెక్ట్ చేసినట్లు చెప్పాడాయన'' మళ్లీ అన్నాడు డాక్టరే.

అదిగో అప్పుడు.. ఇరకాటంలో పడిన శ్రీనాథ్ నీళ్ళు నమిలాడు. ముఖంలో నెత్తురుచుక్క లేదు. శ్రీనాథ్‌నే కళ్లార్పకుండా చూస్తుండిపోయాడు డాక్టర్. కొద్దిక్షణాలు ఇద్దరిమధ్య నిశ్శబ్దం ఆవరించింది.

"మిస్టర్ శ్రీనాథ్! డోంట్ యాక్ట్. మీకు తారసపడిన వ్యక్తుల బలహీనతల్ని చందారూపేణ క్యాష్ చేసుకుంటున్నారు. మీరు మాణిక్యంగారిపై ప్రయోగించినట్టుగానే నాపై కూడా అదే ట్రిక్ ప్లే చేయబోయారు. అతని మందుల వ్యవహారం బయటపెట్టనని మాణిక్యాన్ని పరోక్షంగా బెదిరించి తెలివిగా చందా రాయించుకున్నారు. తిరిగి నాతో కూడా...''

"అదంతా ట్రాష్!'' బీపీ రెయిజ్ అయిన వ్యక్తిలా ఆవేశంగా అరిచాడు శ్రీనాథ్, డాక్టర్ మాటల్ని మధ్యలోనే కట్‌చేస్తూ.

"సమాజంలో పెద్దమనిషిగా చెలామణీ అయినంత మాత్రాన మీరు చేసే తప్పులు ఒప్పయిపోవు మిస్టర్ శ్రీనాథ్. ఇక నాగురించి చెప్తా వినండి. అటు ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఇటూ ప్రైవేట్ క్లినిక్ నేను నడుపుతున్నది కూడా పేద ప్రజానీకం కోసమే. వీళ్ళు డబ్బిస్తే నామమాత్రపు ఫీజు తీసుకుంటాను. డిమాండ్ చేయను. ఎందరికో ఉచితంగా ఆపరేషన్లు కూడా చేసిపెట్టాను. ఇది మీరు నమ్మినా నమ్మకపోయినా నా మనస్సాక్షిగా వాస్తవం. ఎవర్నడిగినా నా గురించి ఇదే చెప్తారు కూడా. ఒక డాక్టర్‌గా నా విధి ఇది. కానీ మీరు... భక్తిని అండర్‌ప్లే చేస్తూ గుడి నిర్మాణానికి చందా వసూళ్ళు చేయడమే కాక అదో సమాజసేవగా మీకు మీరే క్రియేట్ చేసి మీ స్వంతానికి కొంత అమౌంట్ వాడుకుంటున్నారు. అందుకు నిలువెత్తు సాక్ష్యమే గుడితో పాటూ మరొక చోట మీరు తలపెట్టిన స్వగృహ నిర్మాణం..'' అంటూ ఆగాడు.

శ్రీనాథ్ ఆయన ముఖంలోకి సూటిగా చూడలేక కళ్ళు వాల్చేశాడు.

"నిస్వార్థసేవకుడిగా మీరు నా దగ్గరికొచ్చి గుడికి చందా అడిగితే మహదానందంగా నావంతు విరాళం రాసిచ్చేవాడిని. బట్! యూ ఆర్ చీటింగ్ ది పీపుల్. అందరికీ నీతులు చెబుతూ మీరు మాత్రం గోతులు తవ్వుతున్నారు. ఎదుటివారి తప్పుల్ని వెదుకుతూ అది బయటపెట్టనంటూ విరాళం వసూలుచేస్తూ మీరు చేస్తున్నదేమిటి?లోక కళ్యాణార్థం తపించే మహనీయులెందరో ఉన్నారు. మీ సంకుచిత బుద్ధితో అలాంటివారికి మచ్చ తేవద్దు. ఇక మీరు చేస్తున్నది తప్పని ఇప్పటికైనా అనిపిస్తే గుడి కోసం సేకరిస్తున్న డబ్బు గుడికి ఖర్చు చేయండి. ఒక్క పైసా మీ స్వంతానికి వాడకండి. ఇక మీరు వెళ్ళవచ్చు'' అన్నాడు డాక్టర్.

చందా బుక్ తీసుకున్న శ్రీనాథ్ తలవంచుకుని బయటకు నడిచాడు.

★

## బ్రతుకుతెరువు

న్యూజీలాండ్‌లోని ఆక్లాండ్‌లో గత 18 ఏళ్ళుగా డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తున్న నీవ్‌బెన్సన్ అనే అతను వేశ్యలకు మందులు ఇచ్చేవాడు. ఒకసారి లోకల్ హెల్త్ క్లబ్ వాళ్లతో ఏదో తగాదా వచ్చేసరికి అతని పేరు పేపర్లలోకి ఎక్కింది. దాంతో అతని దగ్గరకొచ్చే పేషెంట్లు తగ్గిపోయారు. తనే హెల్త్ క్లబ్ ఎందుకు నడపకూడదనే నిర్ణయానికి వచ్చి తన మెడికల్ సెంటర్ని వ్యాయామశాల పేరుతో బ్రోతల్‌హౌస్‌గా మార్చేసాడు ఆ డాక్టర్. పైగా 'బ్రతుకుతెరువుకోసం ఏదోటి చేయాలికదా' అని అందరితో అంటున్నాడట.

## శునకాల ఘనత

బ్రాడ్‌ఫోర్డ్‌లోని రివే రిక్రూట్‌మెంట్ సంస్థలోని ఉద్యోగుల నుంచి సిగరెట్ అలవాటు మాన్పించడానికి అధికారులు ఒక ఉపాయం ఆలోచించారుట. పని వత్తిడి నుంచి రిలాక్స్ కావాలనేకదా ఈ సిగరెట్లు తాగేది! టెన్షన్‌లో వున్నప్పుడు కాసేపు రిలాక్సింగ్‌గా బయటకి వెళ్లి రావడానికి కావాలన్నవాళ్లకి పెంపుడు కుక్కల్ని సప్లయ్ చేసారుట. దాంతో వాళ్లకి స్మోకింగ్ అలవాటు పోయిందిట.

-తటవర్తి

